పత్రికాప్రకటన కాకినాడ, జనవరి 4, 2019.

రాష్ట్రంలో పెద్ద జిల్లా అయిన తూర్పు గోదావరి, జిల్లా పరిషత్ 100 సంవత్సరాల ఉత్సవాలు జరుపుకోవడం అరుదైన వేడుకని, దీనిలో భాగస్వామ్యం కావడం ఒక చరిత్రగా మిగులుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.

శుక్రవారంనాడు జిల్లా పరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు కాంస్య విగ్రహంను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పరిషత్ శత వసంతాల పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌ॥ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ దివాన్ బహదూర్ దురిశెట్టి శేషగిరి పంతులు, తోట రామస్వామి, ముదిరెడ్డి వెంకట సత్యన్నారాయణ నాయుడు గారపాటి గంగాధర రామారావు మల్లిపూడిపళ్ళంరాజు, ఎపిఎస్‌కె సత్యనారాయణ రావు, పంతం పద్మనాభం, బాలయోగి తదితరలు జిల్లా పరిషత్‌ఛైర్మన్లులుగా పని చేశారని, వీరిలో కొంత మంది కేంద్ర , రాష్ట్ర మంత్రులుగా పని చేసి, అనేక పదవులు చేపట్టారన్నారు. జి.యం.సి. బాలయోగి జిల్లా పరిషత్‌ఛైర్మన్‌గాపని చేసి శాశ్వతంగా గుర్తుండేలా, పేద వారికి అండగా అభివృద్ధి చేయాలనే తపనతో పని చేశారన్నారు. ఉన్నత విలువలు గల లోక్ స్పీకర్ పదవిని చేపట్టి, ఆ పదవికే వన్నె తెచ్చారని ముఖ్యమంత్రి కొనియాడారు. స్పీకర్ పదవిచేపట్టిన క్రొత్తలో హిందీ భాష రాకపోయినప్పటికీ దేశం అంతా గర్వపడే విధంగా బలయోగి పని చేశారన్నారు. పాలనలో సమాచార సాంకేతిక వ్యవస్థ అమలులోకి వచ్చాక పంచాయతీలు, జిల్లా పరిషత్, మున్సిపాలిటీల్లో స్మార్ట్ విలేజ్, పంచాయతీ, మున్సిపాలిటీలలో స్మార్ట్ తయారు చేయడానికి 20 శాఖలు అనుసంధానంచేసి ఊహించని అభివృద్ధి సాధించామన్నారు . గ్రామాలలో బురద రోడ్లు, దుమ్ము ఉండేదని, వాటి స్థానే ఇప్పుడు సిమ్మెంట్ రోడ్లు వేయడం జరిగిందని, ఎల్ఇడి బల్బులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక సాధారణ ఆలోచనతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బృహత్తర మార్పులు తీసుకువచ్చామన్నారు. గ్రామాల్లో మరుగుదొడ్లు ఉండేవి కావని, ఇళ్ళలో మరుగు దొడ్లు మంజూరు చేసి పరిసరాల పరిశుభ్రతకు శ్రీకారం చుట్టామని దీని వలన అనారోగ్యాలు ఉండవని, పేడ దిబ్బలు స్థానంలో కంపోస్ట్ ఎరువులు తయారి కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెండు వేలు జనాభా గల ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు, తక్కువ జనభాగా గల ప్రాంతాల్లో సోక్ పిట్స్ ఏర్పాటు చేసి పరిశుభ్రమైన వాతావరణానికి చర్యలు చేపట్టామన్నారు. ప్రతీ ఇంటికి త్రాగునీరు కుళాయిలు ఏర్పాటు చేస్తున్నామని, ఒక పైసా పన్ను పెంచకుండా ఇది సాధ్యం చేయడం జరుగుతుందన్నారు. పేద వారికి గృహాలు నిర్మిస్తున్నామని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం , అంగన్‌వాడీ, పాఠశాల, పంచాయతీ భవనాలు, ఆట స్థలాలు అన్నీ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాలు, పట్టణాలలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడానికి రాష్ట్ర వ్యాప్తంగా చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రతీ పేద కుటుంబానికి స్మార్ట్ ఫోన్ ఇస్తామని, రాబోయే రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడం ద్వారా పారదర్శకత, జవాబుదారితనం వస్తుందన్నారు. తూర్పు గోదావరి జిల్లాను అభివృద్ధి చేసి, రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపడానికి కృషి చేస్తామన్నారు. జిల్లా పరిషత్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోవనీర్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. గతంలో జిల్లా పరిషత్ ఛైర్మన్‌లుగా పని చేసిన గారపాటి గంగాధర రామారావు, గుత్తుల బుల్లిరాజు, బొడ్డు భాస్కరరామారావు, నామన రాంబాబులను ముఖ్యమంత్రివర్యులు , జిల్లా పరిషత్ ఛైర్మన్, తదితరులు దుశ్శాలువాలతో సన్మానించారు. అనంతర 10వ తరగతి విద్యార్ధులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. 18 మంది జిల్లా పరిషత్ రిటైర్డ్ ఉద్యోగులకు 3 లక్షల 60 వేలు ఆర్ధిక సహాయం చెక్కును అందజేశారు.

ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఛైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ జిల్లాలో జిల్లా పరిషత్ సంబంధించిన అన్ని అంశాలను కంప్యూటరీకరించడం జరిగిందన్నారు. అన్ని మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జడ్‌పి శతవసంత ఉత్సవాల సందర్భంగా ఉద్యోగులకు ఆటల పోటీలు ఏర్పాటు చేసి గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి, హోం శాఖామంత్రి నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా, సిటీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసీలు, ఎంపిటిసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )